క్లుప్తంగా

దొంగతనం కేసులో ఏడాది జైలు

మంగపేట: దొంగతనం కేసులో ఒకరికి ఏడాది జైలు శిక్ష పడింది. వివరాలు ఇలా ఉన్నాయి. మంగపేటకు చెందిన కేసులో నిందితుడు పులిగుండం గ్రామానికి చెందిన తాటి మహేష్ 487, 380 ఐపీసీ సెక్షన్ల కింద నేరం రుజు కావడంతో ములుగు అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జాబిశెట్టి సౌఖ్య ఏడాది జైలు శిక్ష, రూ.100ల జరిమానా విధించారు. ఇట్టి కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పావని కేసు వాదించగా, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై ఓంకార్ యాదవ్, ఏఎస్ఐ కుమారస్వామి ఆధ్వర్యంలో బానోత్ కిషన్ మంగపేట కోర్టు కానిస్టేబుల్ సాక్షులను ప్రవేశపెట్టాడు. మంగపేట ఎస్సై తాహేర్‌బాబా కేసు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి దోషులకు శిక్షణ పడేలా చేశారు.

సన్మానం



మంగపేట: మంగపేట మండలానికి చెందిన సుకుమార్‌కు దళితరత్న అవార్డును తెలంగాణ ప్రభుత్వం ఇటీవల అందజేయడంతో శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్‌భవనంలో మాలమహానాడు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు మండల అధ్యక్షుడు మైప లాలయ్య, నాయకులు కుంట ఏడుకొండల్, గాదె శ్రీనివాసచారి, బోర్రయ్య మురుకుట్ల నరేందర్, శ్రీను, జయరాజ్ పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి



ములుగు రూరల్: భారత మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భుషణ్ శరణ్ సింగ్‌ను కఠినంగా శిక్షించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వై వీ గణేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రెజ్లింగ్ క్రీడాకారులను వేధించిన కోచ్‌లను శిక్షించాలని ఫిర్యాదు చేసి మూడు నెలలు గడిచిన ఢిల్లీ పోలీసులు పట్టించుకోవడం సరికాదని అన్నారు. వేధింపులకు కారణంగా మహిళలు క్రీడల్లోకి రావాలంటే బయపడుతున్నారని పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గఫూర్, రవి, సునీల్, రాజేందర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

వరికోత మిషన్ దగ్ధం



మంగపేట: మండలంలోని బాలన్నగూడెం, తిమ్మంపేట గ్రామాల మధ్య వరి కోత కోస్తున్న హార్‌వెస్టర్(వరికోత మిషన్) ప్రమాదవశాత్తు దగ్ధమైన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. గోవిందరావుపేటకు చెందిన వరికోత మిషన్ బాలన్నగూడెంకు చెందిన ఓ రైతు పొలంలో వరి కోస్తుండగా బ్యాటరీ వద్ద షార్టు సర్క్యూట్ జరగటంతో దాని పక్కనే ఉన్న డీజిల్ ట్యాంక్ పైపునకు నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. డ్రైవర్ మంటలను గమనించి మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేదు. మిషన్ పూర్తిగా కాలి బూడిదైయ్యింది.

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి



వెంకటాపురం(కె): విద్యుత్ షాక్‌తో ఆవు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతయ్య అనే రైతుకు చెందిన ఆవు శుక్రవారం ఉదయం మేతకు వెళ్లింది. సాయంత్రం ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో గ్రామ శివారులో పంటపొలాల్లో తెగిన విద్యుత్ వైర్ ఆవుకు తగిలి షాక్ గురై మృతి చెందింది. రూ.20వేల నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు.

ఎక్సైజ్ దాడులు

టేకుమట్ల: మండలంలోని దుబ్యాల, బండపల్లి, ఎంపేడు గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. దుబ్యాలలోని పోలుదాసరి పోశాలు ఇంట్లో సోదాలు చేసి 7లీటర్ల గుడుంబా, 40లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించారు. పానకాన్ని ధ్వంసం చేసి, గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అలాగే బండపల్లి, ఎంపేడులోని బెల్ట్‌షాపులపై దాడులు నిర్వహించి మద్యాన్ని స్వాధీనం చేసుకుని నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆయన వెంట ఎక్సైజ్ ఎస్సై మాన్‌సింగ్, రఘుపతి, బాస్కర్, విష్ణువర్ధన్, ఆదీష్‌సింగ్ ఉన్నారు.

జేపీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలి



వెంకటాపురం(కె): సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



వాజేడులో..



ఏటూరునాగారంలో..

ఏటూరునాగారం: తమ సమస్యలు పరిష్కరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు(జేపీఎస్) ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో నిరవధిక సమ్మెను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గడిచిన నాలుగు సంవత్సరాల కాలాన్ని సర్వీసు కాలంగా గుర్తించాలన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను అందరిని జూనియన్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోట్ చేస్తూ పనిచేసిన కాలాన్ని ప్రొబిహిషన్ కాలంగా పరిగణించాలన్నారు. మృతి చెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాల్లో ఒకరికి కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, అశోక్, సతీష్, శ్రీనివాసరావు, సందీప్, హసీనాబేగం, మంజుల, రాజ్యలక్ష్మి, లక్ష్మీనారాయణ, రంజిత్ పాల్గొన్నారు.

బీజేపీ మద్దతు

పంచాయతీ కార్యదర్శులతో వెట్టిచాకిరి చేయించుకున్న ప్రభుత్వం ఇప్పుడు రెగ్యులరైజ్ చేయకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు గండెపల్లి సత్యం అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె శిబిరానికి బీజేపీ నాయకులు హాజరై మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గద్దల హరిబాబు, యువమోర్చ మండల నాయకుడు చక్రవర్తి, యూత్ మండల నాయకుడు రాకేష్, శక్తికేంద్రం ఇన్‌చార్జ్ జనార్దన్ పాల్గొన్నారు.

వాజేడు: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం నిరవధిక సమ్మె నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో సమ్మెలో కూర్చుని వారు మాట్లాడారు. 15 రోజులుగా శాంతియుతంగా తమ స్పందనను ప్రభుత్వ దృష్టికి వెళ్లేలా చేస్తున్నామని అయినా పట్టించు కోక పోవడంతో సమ్మె తలపెట్టినట్లు తెలిపారు.

వెంకటాపురం(కె): జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా నాయకుడు సంజీవరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రారంభించిన నిరవధిక సమ్మె శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, సురేష్, జనార్దన్, తదితరులు ఉన్నారు.

కన్నాయిగూడెం: జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసిన ప్రభుత్వం నుంచి ఎటువంటి ఉత్తర్వులు రాకపోవడంతో మండలంలోని కార్యదర్శులు సమ్మె చేపట్టారు. ప్రవీన్, నారాయణ, వినోద్, స్వరూప, కహీమ్, మనోజ్ పాల్గొన్నారు.

తపాలా సేవలు అందించడమే లక్ష్యం



నియామకపత్రం అందజేస్తున్న అధికారులు

వెంకటాపురం(కె): మారుమూల గ్రామాల్లోని ప్రజలకు తపాలా సేవలను అందించడమే లక్ష్యంగా తపాలా శాఖ సేవలను విస్తరిస్తుందని భద్రాచలం తపాలా శాఖ ఏఎస్‌పీఓసీ సుచేందర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాచపల్లి పంచాయతీలో నూతన బ్రాంచ్ తపాలా కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు తపాల శాఖ సేవలను సద్వినియోగం చేసకోని శాఖ అభివృద్ధికి తోడ్పాటును ఇవ్వాలని కోరారు. తపాలాశాఖలో సేవింగ్ బ్యాంకు ఖాతా, మహిళ సమ్మాన్ ఖాతాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత ఉపకరిస్తాయని అన్నారు. అనంతరం రాచపల్లి బ్రాంచ్ పోస్టు మాస్టర్‌గా సతీష్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాచపల్లి సర్పంచ్ సమ్మయ్య, ఉమ్మడి ఖమ్మం జిల్లా తపాలా సూపరింటెండెంట్ నవి కుమార్, అధికారులు దుర్గా ప్రసాద్, నారాయణ ఉన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం



రక్తదాతలను సన్మానిస్తున్న అధికారులు, వైద్యులు

ఏటూరునాగారం: రక్తదానం మరొకరికి ప్రాణదానమని ఎస్సై రమేష్ అన్నారు. ఏటూరునాగారం రక్తనిధి కేంద్రం ద్వారా బ్లడ్ డోనర్స్ వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేసి రక్తనిధి కేంద్రం, డయాలసిస్ రోగుల కోసం నిత్యం రక్తదాన కార్యక్రమాలను చేపడుతున్న సభ్యులను ఎస్సై అభినందించారు. శుక్రవారం రక్తదానం చేసిన వారిని సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. రక్తం అవసరం ఉందని గ్రూపులో సమాచారం ఇవ్వగానే వచ్చి రక్తాన్ని ఇస్తున్న యువకులకు అభినందనలు అన్నారు. అనంతరం సామాజిక ఆస్పత్రి సూపరింటెండెంట్ సురేష్ కుమార్ మాట్లాడుతూ.. గర్భిణులు, డయాలసిస్ రోగులకు బ్లడ్ డోనర్స్ సభ్యులు రక్తదానం చేశారన్నారు. సకాలంలో రక్తాన్ని ఇచ్చి వారి ప్రాణాలను కాపాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఎస్సై ఇంద్రయ్య, ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అఫ్జల్, మెడికల్‌షాపు యజమాని అజ్మత్‌ఖాన్, బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వహీద్, సభ్యులు ఎర్రమనేని సతీష్, మెరుగు హరీష్, బండపల్లి సంతోష్, కయ్యూమ్, కొయ్యల సతీష్, విజయభాస్కర్, బండారు లక్కి, గయాస్, నారా ప్రశాంత్, సంఘం గోపి, నరేష్, పెయ్యల రాకేష్, గద్దల నవీన్, నూతి గణేష్, ఎంపెల్లి నరేష్, అజహర్, సునీల్ పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళా క్లినిక్‌లో పరీక్షలు



మహిళలను జిల్లా ఆస్పత్రికి రెఫర్ చేస్తున్న వైద్యులు, సిబ్బంది

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఆకులవారిఘనపురం సబ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా క్లినిక్‌లో శుక్రవారం పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షించిన వారిలో ఆరుగురు మహిళలను అనారోగ్యంతో బాధపడుతుండగా ములుగులోని జిల్లా ఆస్పత్రికి రెఫర్ చేసినట్లు వైద్యుడు మంకిడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆరోగ్య మహిళా క్లినిక్‌లో మహిళలను పరీక్షించి స్థానికంగా చికిత్సలు ఇస్తూనే అవసరమైన మెరుగైన వైద్యం, శస్త్రచికిత్సల కోసం రెఫర్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆరోగ్య మహిళా క్లినిక్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ శారద, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఔదార్యం చాటుకున్న ఆటో డ్రైవర్



కిషోర్‌కు సెల్‌ఫోన్, నగదు ఇస్తున్న వహిద్

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద ప్రధాన రోడ్డుపై ఒక సెల్‌ఫోన్, రూ.3వేల నగదు పడిపోవడంతో మండలంలోని గోగుపల్లికి చెందిన ఆటో డ్రైవర్, యూనియన్ అధ్యక్షుడు పెంచికల లక్ష్మీనారాయణకు శుక్రవారం సాయంత్రం దొరికాయి. వాటికి సంబంధించిన వివరాలు తెలియకపోవడంతో మండల గ్రూప్‌లో వివరాలతో బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వహీద్ సంబంధిత వ్యక్తులకు సోషల్‌మీడియాలో సమాచారం ప్రచారం చేశారు. కాగా, మండల కేంద్రంలోని మానసపల్లికి చెందిన ఆంజనేయస్వామి మాలధారుడు ఎంపెల్లి కిషోర్‌విగా గుర్తించి పూర్తి సమాచారం సేకరించి అతడి ఫోన్, నగదును అందజేశారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన



అన్నప్రాసన చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

చిట్యాల: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే, అన్నప్రాసన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల ప్రగతికి సంబంధించిన నివేదికలను పిల్లల తల్లిదండ్రులకు అందించడంతో పాటు పిల్లలకు రకరకాల అలంకరణ చేసి బహుమతులను అందించారు. స్థానిక ఎంపీటీసీలు దబ్బెట అనిల్, కట్కూరి పద్మ నరేందర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. పిల్లలకు అన్ని రకాల పౌష్టికాహారం అందేలా కృషి చేస్తూ ఆటపాటలతో పాటు విద్యను అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లను అభినందించారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లల్ని తప్పనిసరిగా సెంటర్లకు పంపించాలని కోరారు. అంగన్‌వాడి సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందించే సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు అందించే సూచనలు, సలహాలను మహిళలు తప్పనిసరిగా పాటించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సంధ్యారాణి, సుజాత, అరుణ, జ్యోతి, భాగ్యలక్ష్మి, భగ్యమ్మ, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్‌తో అధిక లాభాలు



అవగాహన కల్పిస్తున్న సునీల్‌కుమార్

చిట్యాల: మండలంలోని చల్లగరిగ గ్రామ పంచాయతీ ఆవరణలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ సాగుపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానశాఖ అధికారి సునీల్ కుమార్ మాట్లాడుతూ.. ఆయిల్‌పామ్ సాగు, యాజమాన్య పద్ధతులు, అందించే రాయితీ వివరాలను రైతులకు వివరించారు. రైతులకు మిగతా అన్ని రకాల పంటలతో పోలిస్తే ఆయిల్‌పామ్‌తో ప్రయోజనాలను ఉంటాయన్నారు. మూడు సంవత్సరాల వరకు అంతర పంటల కింద ఆదాయం పొందే వెసులుబాటు ఈ పంటలో ఉంటుందన్నారు. పంటలో ఎటువంటి చీడపీడల బెడద ఉండదని, రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న రైతులు దగ్గరలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులకు, మండల వ్యవసాయ అధికారికి, ఆయిల్ పంప్ కంపెనీ ప్రతినిధులకు, ఉద్యాన శాఖ అధికారులకు గానీ దరఖాస్తులను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రూపిక, ఆయిల్‌పామ్ కంపెనీ ప్రతినిధి అరవింద్, రైతులు సామల వెంకటేశ్వర్లు, చాడ సమ్మిరెడ్డి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



భూపాలపల్లి రూరల్: వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు



మొగుళ్లపల్లిలో..

భూపాలపల్లి రూరల్: దళిత్ శక్తి ప్రోగ్రాం(డీఎస్‌పీ) వ్యవస్థాపకుడు విశారదన్ మహారాజ్ చేపట్టిన 10వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ముగింపు బహిరంగ సభ ఈ నెల 30న హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు డీఎస్‌పీ ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ముగింపు సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ఓంకార్, నాయకులు రాజ్‌కుమార్, రంజిత్, సంపత్, మోహన్, బాబు, సదయ్య, ఐలయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: డీఎస్పీ అధినేత డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపట్టిన పదివేల కిలోమీటర్ల పాదయాత్ర ఈనెల 30న హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ముగుస్తుందని మండల అధ్యక్షుడు జన్నే లక్ష్మణ్ తెలిపారు. ఈ మేరకు ముగింపు సభ వాల్‌పోస్టర్‌ను జెడ్పీటీసీ జోరుక సదయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర కమిటీ సభ్యులు మంద రమేష్, మండల ఉపాధ్యక్షుడు బండారి కుమార్, పిడిసిల్ల గ్రామ అధ్యక్షుడు కట్ల కుమార్ ఉన్నారు.

మే డే ఉత్సవాలు నిర్వహించాలి



వెంకటాపురం(కె): మాట్లాడుతున్న వెంకటరెడ్డి



ములుగు రూరల్: మాట్లాడుతున్న అమ్జద్‌పాషా



ఏటూరునాగారం: మాట్లాడుతున్న మధు

ఏటూరునాగారం: మే డే వారోత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మధు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీనివాస కల్యాణ మండపంలో సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం స్థానిక జిల్లా అధ్యక్షుడు ఎండీ దావుద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మధు హాజరై మాట్లాడారు. కార్మికవర్గం పోరాట స్ఫూర్తి దినం మే డేను వారం రోజులపాటు జిల్లాలో సీఐటీయూ ఆధ్వర్యంలో పండుగలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మే డే స్ఫూర్తితో కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను నీరుగార్చడానికి, కార్మిక చట్టాలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం తొలగించి 4 లేబర్ కోడుల ద్వారా బహుళజాతి సంస్థలకు లాభాలను చేకూర్చే విధంగా పూనుకున్నది ఆరోపించారు. మే డే మే 1 నుంచి 7 వరకు వారోత్సవాల ద్వారా కార్మికుల్లో ప్రత్యామ్నాయ శ్రమ సంస్కృతిని పెంచే విధంగా కార్యక్రమాలు రూపొందించుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు కట్ల నర్సింహాచారి, ఆర్ నీలాదేవి, బలోజు రమేష్, మాడె రవి, పోషాలు, సరిత, కాళిక, విష్ణు, రంజిత్ కుమార్, రాజు, శ్రీను క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె)లో..

వెంకటాపురం(కె): గ్రామాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి తమ్మల్ల వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో మేడే ఉత్సవాలను వారం రోజుల పాటు నిర్వహించాలని అన్నారు. ప్రతి గ్రామంలో మే డే సందర్భంగా ఎర్ర జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న పార్టీ సీపీఎం అన్నారు. పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు పర్శిక రాంబాబు, కుమ్మరి శ్రీను, వంకా రాములు, తోట నాగేశ్వరావు, గ్యానం వాసు, గుండమల్ల ప్రసాద్ తదితరులు ఉన్నారు.

మే డేను విజయవంతం చేయాలి

ములుగు రూరల్: మండలంలోని కార్మికులు, కర్షకులు మే డేను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఎండీ అమ్జద్‌పాషా అన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోరని విశ్రాంత ఉద్యోగుల భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్నారు. మే డే కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టిలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గఫూర్, బోడ రమేష్, కొయ్యడ లక్ష్మీ, భూక్య పరమ్‌సింగ్, మహేందర్, స్వామి, హుస్సేన్, రమేష్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

గరిష్ట వేతనం పొందేలా చూడాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ శంకర్‌నాయక్

కాటారం: ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలు గరిష్ట వేతనం రూ.272 పొందేలా టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ ఆదేశించారు. మండలంలోని గంగారంలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను శుక్రవారం ఎంపీడీఓ పరిశీలించారు. కూలీల హాజరు, పనులు కొనసాగుతున్న తీరుపై ఆరా తీశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కూలీలకు లబ్ధి జరిగేలా పనులు చేయించాలని సూచించారు. కూలీలు రోజువారిగా అత్యధిక వేతనం పొందేలా సూచనలు చేస్తూ నిర్ణత కొలతల ప్రకారం పనులు చేయించాలని తెలిపారు. గంగారంలోని కూలీలు అతితక్కువగా రూ.91 కూలి పొందుతున్నారని వారు కనీస వేతనం రూ.210 పొందేలా అధికారులు వారికి అవగాహన కల్పించి పనులు చేయించాలని పేర్కొన్నారు. ఏపీఓ వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లు ఉన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన



పంటలను పరిశీలిస్తున్న ఏఈఓ రాజు

ఏటూరునాగారం: మండలంలోని మేడారం శివారు ప్రాంతంలో వరి పంటలు ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నేలవాలడంతో శుక్రవారం స్థానిక వ్యవసాయ విస్తీర్ణ అధికారి రాజు పరిశీలించారు. రైతులు జాడి లక్ష్మయ్య, జాడి ముత్తయ్య పంట పొలాలను పరిశీలించి దెబ్బతిన్న వివరాలను నమోదు చేసుకున్నారు. 30 శాతం వరకు దెబ్బతింటేనే డ్యామేజ్ కింద పరిగణిస్తుందని తెలిపారు. వ్యవసాయశాఖ ద్వారా అందిస్తున్న సూచనలు, సలహాలను పాటిస్తూ పంటలను సాగు చేసుకోవాలని ఆయన కోరారు.